## మంత్రి మల్లారెడ్డికి దన్యవాదాలు

**బిఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్**

**మేడ్చల్, జనవరి 29. ప్రభాతవార్త :** అడగగానే రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసిన కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డికి ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నామని బిఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ తెలిపాడు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామం నుండి అటు కండ్లకోయకు ఇటు మేడ్చల్‌కు వేళ్లే రోడ్డు సక్రమంగా లేక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తనతో పాటు మేడ్చల్ సొసైటీ ఛైర్మన్ రణదీప్‌రెడ్డి, పార్టీ మాజి మండల అధ్యక్షుడు రాజు, మాజి సర్పంచ్ జగన్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకుడు రవీందర్‌లు మంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపాడు. అందుకు స్పందించిన మంత్రి ఆ బీటీ రోడ్డు వేయడానికి గాను రూ. 2.70 కోట్ల నిధులను మంజూరి చేశారని తెలిపాడు. అందుకు మంత్రికి తమతో పాటు గ్రామ ప్రజలు ఎంతో రుణపడి ఉంటామని, నిధులు మంజూరి చేసినందుకు ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నామని అన్నాడు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**బొంరాస్‌పేట్, జనవరి29, ప్రభాతవార్త :** జాతీయరహదారి బొంరాస్‌పేట్ చెరువు దగ్గర రోడ్డప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ నయుమోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం కొడంగల్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన మోర భాస్కర్ తండ్రి రాములు (25) తన భార్య రేణుకా, తమ్ముడు సంజీవ్ కలిసి హైదారాబాద్‌లోని అజీజ్ నగర్‌లో మేస్త్రీ పని చేస్తుండేవారు. మృతుడు ఆదివారం ఉదయం తన తల్లికి ఫోన్‌చేసి ఇంటికి వస్తున్నట్లు చేప్పడం జరిగిందన్నారు. అక్కడి నుండి మోటార్ సైకిల్ ఎచ్ఎఫ్ డీలక్స్ టీఎస్06 ఎఫ్‌బి 6463పై గ్రామానికి బయలుదేరడం జరిగిందని, అంతలోనే మార్గమధ్యలో బొంరాస్‌పేట్ చెరువు దగ్గర ఉన్న బ్రిడ్జిని ఢీకొట్టడంతో తీవ్రరక్తస్రవం కావడంతో ప్రమాదస్థలంలోనే భాస్కర్ మృతి చెందడం జరిగిందన్నారు. మృతిచెందిన వ్యక్తి సోదరునికి ఫోన్ ద్వార సమాచారం తెలిసిన వెంటనే కుటుంబసభ్యులు, గ్రామస్తులతో కలిసి సంఘటన స్థలంకు చేరుకోవడం జరిగిందన్నారు. అతివేగం, అజాగ్రత్త వల్ల ప్రమాదం జరిగిందని మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్ కేసు నమోదు చేశారు.

# నేడు చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణ నోటీసు ?

**- మూకుమ్మడిగా జిల్లా కలెక్టర్ నోటీసు అందజేయనున్న స్వంత పార్టీ కౌన్సిలర్లు**
**- మంత్రి బుజ్జగింపులు సైతం భేఖాతర్**



మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం

**మేడ్చల్, జనవరి 29. ప్రభాతవార్త :** చైర్మన్ హఠావో మేడ్చల్ బచావో పేరుతో మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు మూకుమ్మడిగా నిర్వహిస్తున్న నిరసన గళంలో భాగంగా నేడు కలెక్టర్‌కు మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస నోటీసు ఇవ్వనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. గత కొద్ది రోజులుగా మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డిని తొలగించాలని కోరుతూ 16 మంది స్వంత పార్టీ కౌన్సిలర్లే చైర్మన్‌కు వ్యతిరేకంగా వివిధ నిరసన కార్యక్రమాలు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మంత్రి మల్లారెడ్డికి అత్యంత ప్రియ శిష్యుడైన ప్రస్తుత చైర్మన్ దీపిక భర్త నర్సింహారెడ్డికి అనుగుణంగానే మంత్రి పావులు కదుపుతూ చైర్మన్ పదవి వేరేవారికి రాకుండ వత్తాసు పలుకుతున్నాడనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో చైర్మన్‌కు వ్యతిరేకంగా పలు మార్లు కౌన్సిలర్లు నిరసన గళం విప్పినప్పటికి కూడా మంత్రి మల్లారెడ్డి వారిని ఎదో విదంగా సముదాయించి అప్పటికప్పుడు వివిద వాగ్దానాలు చేసి బుజ్జగించారు. కాని ఈసారి మాత్రం మంత్రి మల్లారెడ్డి బుజ్జగింపులు కూడా కౌన్సిలర్లకు నచ్చకపోవడంతో పరిస్థితి మరింతగా విషమించి చైర్మన్‌ను తొలగించాలని లేదంటే తామె రాజీనామా చేస్తామనే స్థాయికి చేరింది. చైర్మన్ ఎలాగైనా కాపాడాలనే ఉద్దేశ్యంతో కొన్ని రోజులు చైర్మన్‌ను విహర యాత్రకు వెళ్లాలని ఇటీవల మంత్రే సూచించినట్లు గుసగుసలు వినిపించాయి. ఈ క్రమంలో చైర్మన్‌ను రాజీనామా చేయించి వేరొక్కరికి పధవి కట్టబెట్టాలని లేదా తామైన చైర్మన్ ఒంటెద్దు పోకడలతో పాటు, అవినీతి పనులకు వ్యతిరేకంగా రాజీనామా చేస్తామని కౌన్సిలర్లు భీష్మించారు. ఇందుకు గాను జనవరి 30ని డెడ్ లైన్‌గా నిర్ణయించారు. కాగా ఈ విషయాన్ని పరిష్కరించే దిశలో మంత్రి మేడ్చల్‌కు చెందిన పార్టీ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్‌తో పాటు మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్‌ను చైర్మన్‌కు, కౌన్సిలర్లకు దూతగా పంపి వారిని వశపరుచుకునే ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. కాని దూతల ప్రయత్నాలు విఫలం కావడంతో నేడు తాడో పేడో తేల్చుకునే దిశలో చైర్మన్ పై అవిశ్వాస నోటీసు కలెక్టర్‌కు ఇవ్వనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# మెగా జాబ్ ఫేయిర్‌కు అనూహ్య స్పందన

**యువతకు ఉద్యోగంతోనే బంగారు భవిష్యత్తు**
**మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి**

**కొడంగల్, జనవరి 29ప్రభాతవార్త**

శ్రేయాస్ కన్సల్టెన్సీ సర్వీసెస్ వారి సౌజన్యంతో కొడంగల్ నియోజకకవర్గ కేంద్రంలో నిర్వహించిన మెగా జాబ్ ఫేయిర్‌కు భారీగా నిరుద్యోగ యువత హాజరుకావడంతో అనూహ్య స్పందన లభించింది. ఆదివారం పట్టణంలోని కేఎస్‌వీ(మురారి)ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ ఫేయిర్‌ను మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళాను ప్రారంబించారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మాట్లాడుతు ఉన్నత చదువులు చదివి వేలాది మంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక ఆర్దిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. అలాంటి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువతకు ఉద్యోగంతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, ఇందుకుగాను శ్రేయాస్ కన్సల్టెన్సీ సర్వీసెస్ వారి సహకారంతో అర్హులందరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి నుంచి డిప్లమా, భీ ఫార్మసీ, బీఈ, బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎమ్‌సీఏ, డీ ఫార్మసీ, పీజీ, ఎండీ, హోటల్ మేనేజ్‌మెంట్ లాంటి ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ అభ్యర్దులు పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చెరేర్మన్ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతు బతుకు దెరువు కోసం దేశం నలుమూలల నుంచి ఎంతో మంది యువకులు తెలంగాణాకు వస్తున్నారని అన్నారు. వివిధ రంగాల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన యువకకులు పనిచేస్తు ఈ ప్రాంతానికి చెందిన యువతకు బతుకు దెరువు లేకుండా అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన సుమారు 2500 మందికి పైగా నిరుద్యోగ అభ్యర్దులు మెగా జాబ్ మేళాకు హజరైయ్యారు. 45 ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని నిరుద్యోగులకు ఇంటర్యూలు చేశారు. అందులో 500 మందికి పైగా నిరుద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఎంపికైన అభ్యర్దులకు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డిలు నియామకపు పత్రాలు అందజేశారు. ఇందులో హెటిరో, అపోలో, అరబిందో, ముత్తూట్ ఫైనాన్స్, హెచ్ఆర్, బ్యాంక్ జోన్, కాప్‌స్టోన్ సర్వీసెస్, శ్రీ విజయ బయో తదితర ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరైయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్, పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్ గుప్త, విష్ణువర్దన్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ కార్యదర్శి దాసప్పయాదవ్, సభ్యులు లోకూర్తి జయతీర్దాచారీ, మురారి వశిష్ట, కేవీ.రాజేందర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మునీర్, మాజీ సర్పంచ్ ఎస్ఎం.గౌసన్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన అభ్యర్థులకు నియామకపు పత్రాలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

## నిరుపేద కుటుంబంలో ఉద్యోగం రావడం అభినందనీయం

**సర్పంచ్ మహిపాల్‌రెడ్డి**

**కుల్కచర్ల, జనవరి29, ప్రభాతవార్త:**

నిరుపేద కుటుంబంలో పుట్టి స్వయంశక్తితో ఉద్యోగం పొందడం అభినందనీయమని సర్పంచ్ మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిదిలోని కామునిపల్లి గ్రామంలో ఆర్మీలో ఉద్యోగం సాదించిన యువకుడిని ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామునిపల్లి గ్రామానికి చెందిన జెల్ల రాములు తనయుడు జెల్ల వెంకటేష్‌ది నిరుపేద కుటుంబం. ఆర్థిక పరిస్థితి బాగాలేక చదువును మద్యలోనే ఆపేసి కూలీ పనులకు వెలుతూ జీవనోపాది పొందేవాడు. గత కొన్ని రోజుల క్రితం ఆర్మిలో సెలెక్ట్ అయ్యాడు. ఉద్యోగం సాదించినందుకు గ్రామం తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయుడు నరసింహరెడ్డి, ఉప సర్పంచ్ అంజిలయ్య, మాజి సర్పంచ్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగం పొందిన యువకుడిని సన్మానించిన సర్పంచ్ మహిపాల్‌రెడ్డి

# ఎమ్మెల్యే నిధులతో పెండింగ్ పనులు పూర్తి చేస్తాం

**ప్రశాంత్‌కుమార్‌రెడ్డి**

**యాచారం, జనవరి 29 ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి చేపట్టిన ప్రగతి నివేదన యాత్ర ఆదివారం ఎనిమిదవ రోజు మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో కొనసాగింది. యాత్ర సందర్భంగా ఆయన గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో చేపట్టినట్లు తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడానికి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికే ప్రగతి నివేదన యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నిధుల నుండి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. సీసీ రోడ్లు, బిటి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, మిషన్ భగీరథ తాగు నీటి పైప్‌లైన్లు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్దరణ తదితర సపనుల కోసం రూ.6.54 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి నెలా సుమారు 273 మందికి ఆసరా పెన్షన్ల కోసం రూ. 6.02 లక్షలు, రైతుబంధు ద్వారా 622 మంది రైతులకు రూ. 84.42 లక్షలు, రైతు భీమా పథకం కింద ఆరుగురు రైతులకు దాదాపు రూ. 30 లక్షలు, సీఎం సహాయనిధి పథకం నుండి 39 మందికి రూ. 12.56 లక్షలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద 55 మందికి దాదాపు రూ. 4045 లక్షలు, 209 మందికి కెసిఆర్ కిట్‌లను ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. పేదల ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తూ పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కిం దన్నారు. గ్రామానికి చెందిన పలువురు యువ కులు ప్రభుత్వ ఉద్యోగాల ప్రిపరేషన్ కోసం ఎంకెఆర్ ఫౌండేషన్ ఆధ వ్యర్యంలో నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్నామని, ఫౌండేషన్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో 30 మందికి సాంకేతిక కారణాలతో ఆసరా పెన్షన్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, అధికారులతో మాట్లాడి వారికి కూడా పెన్షన్లు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నూతన కురుమ సంఘం భవన నిర్మాణానికి సంఘ సభ్యుల కోరిక మేరకు రూ. 10 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. చౌదర్‌పల్లిలో పాదయాత్ర ముగించుకుని ధర్మన్నగూడ గ్రామానికి వెళ్తున్న క్రమంలో మాజీ ఎమ్మెల్యే నాయిని అనంతరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఎండి హమీ మ్, ప్రధాన కార్యదర్శి గడల శ్రీను, వార్డు సభ్యు లు, పిఎసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, కొత్తపల్లి ఎంపిటిసి సమతమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, నాయకులు రాజునాయక్, ఓరుగంటి యాదయ్యగౌడ్, బ ంటి యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.



మీ సేవా కేంద్రంలో మహేష్‌తో మాట్లాడుతున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

## దేవరయాంజాల్ రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**శామీర్‌పేట, జనవరి 29, ప్రభాతవార్త**

దేవరయాంజాల్ రెడ్డి సంఘం నూతన కమిటీని ఆ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షన్‌హాల్‌లో దేవరయాంజాల్ రెడ్డి సంఘం నూతన కమిటీని ఆ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం నూతన అధ్యక్షులుగా కట్ట శశిధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పట్నం రాంచందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగ నాగిరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి, కార్యదర్శిగ రెడ్డిగారి నాగార్జునరెడ్డి, కోశాధికారిగ బెంబిడి జంగారెడ్డి, కార్యవర్గసభ్యులుగ బీమిడి జైపాల్‌రెడ్డి, చింతల శ్రీనికేతన్‌రెడ్డి, కట్ట నర్సింహ్మారెడ్డి, వి.నర్సింహ్మారెడ్డి, పి.లక్ష్మారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగ నూతనంగ ఎన్నికైన కమిటీ వారు పేర్కొంటూ రెడ్డి సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. నూతనంగ ఎన్నికైన వారిని సభ్యులు సన్మానించారు. గతంలో నాలుగు సంవత్సరాలు పాటు పనిచేసిన గత కమిటీ వారిని సన్మానించి అభినందించారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ పి.సుధాకర్‌రెడ్డి, నాయకులు పన్నాల వీరారెడ్డి, పట్నం నర్సింహ్మారెడ్డిలతో పాటు నూతన కమిటీలో ఉన్న వారు, గత కమిటీలో ఉన్న వారు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఎన్నికైన వారిని సన్మానించిన సభ్యులు

## బస్సులు రద్దుతో ఇబ్బందులెన్నో..?

**మర్పల్లి జనవరి 29 ప్రభాతవార్త :** మర్పల్లి మండలానికి నడుపుతున్న కొన్ని ఆర్టీసీ బస్సులను రద్దు చేయడంతో ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే అరకోరా బస్సులు అందులో ఉన్న వాటిని కూడా రద్దు చేయడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాల కోసం గంటల తరబడి ఏదురు చూడవలసి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు హైదరాబాద్ 2డిపో నుండి మర్పల్లి మండలంలోని పంచలింగాల్‌కు ఉదయం 10 గంటలకు వచ్చి తిరిగి నగరానికి, మధ్యాహ్నం 2గంటలకు వచ్చి తిరిగి నగరానికి ఐదు గంటలకు నగరం నుండి వచ్చి తిరిగి శంకర్‌పల్లి అక్కడి నుండి 9గంటలక పంచలింగాల్‌కు వచ్చి తిరిగి ఉదయం నగరాని వెల్లే బస్సులను రద్దు చేయడంతో పంచలింగాల్ ప్రజలకు బస్సు సౌకర్యం లేకుండ పోయింది అదేవిదంగా వికారాబాద్ డిపోకు చెందిన బస్సు వికారాబాద్ నుండి 5గంటలకు తట్టెపల్లికి అక్కడి నుండి తిరిగి మర్పల్లి మీదుగా నగరానికి పోయి తిరిగి అక్కడి నుండి 4గంటలకు తట్టెపల్లికి తిరిగి 7గంటలకు వికారాబాద్ చేరుకునేది ఈబస్సును కూడా రద్దు చేశారు నగరానికి పోవాలన్న రావాలన్న వ్యపార వేతలు విద్యార్తులు ఉద్యోగస్తులు పడరాని పాట్లు పడుతున్నారు మెదక్ జిల్లా జెహీరాబాద్ డిపోకు చెందిన బస్సు కోహీర్ మీదుగా మర్పల్లికి 10 గంటలకు వచ్చితిరిగి జహీరాబాద్‌కు సాయంత్రం 7గంటలకు జహీరాబాద్ నుండి మర్పల్లికి, కోటమర్పల్లి అక్కడినుండి తిరిగి ఉదయం 5గంటలకు జహీరాబాద్‌కు వెళ్ళేది ఈబస్సుతో జహీరాబాద్ పోవడానికి రావడానికి ప్రజలకు ఎంతో సౌకర్య వంతగా ఉండేది ప్రస్తుతం ఈబస్సును కూడా రద్దు చేశారు బస్సుల రద్దుతో ప్రైవేట్ వాహనాల జోరు పెరిగి పోయింది బుదేర, కోహీర్ 10, 14, కిలో మీటర్ల దూరానికి 20 రూపాయలు కిరాయి ఉంటే 40 రూపాయలు దండుకుంటున్నారని ప్రయాణికులు వాపోతున్నారు సాయంత్రం 6దాటితే బదేర, మొమిన్‌పేట్ వికారాబాద్ నుండి రావాలన్న పోవాలన్న ఎలాంటి రవాణ సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నారు ప్రయాణికుల రద్దికి తగ్గట్లు బస్సుల సంక్యను పెంచాలి తప్ప ఉన్నవాటిని రద్దు చేసి ఇబ్బదుల పాలు చేస్తున్నారని అటు అధికారులు ఇటు నాయకులు సైతం పటించుకోవడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు ఆర్టీసీ అధికారులు స్పందించి రద్దు చేసిన బస్సులతో పాటు కొత్త బస్సులను నడుపాలని ప్రయాణికులు కోరుతున్నారు



క్రికెట్ మైదానంను ప్రారంభిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ

## క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

**మంత్రి చామకూర మల్లారెడ్డి**

**కీసర, జనవరి29, ప్రభాతవార్త:** క్రీడాకారులు క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోని క్రీడా స్పూర్తిని ప్రదర్శించాలని రాష్ట్ర కార్మిఖ శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సూచించారు. మండలంలోని చీర్యాల గ్రామంలో క్రికెట్ పారడైస్ క్రికెట్ మైదానంను ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రికెట్ గ్రౌండ్‌లు ఏర్పాటు అభినందనీయమన్నారు. విద్యార్దులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల వల్ల గ్రామాల మద్య మైత్రీ, యువకుల మద్య స్నేహ బంధాలు పెంపొందడానికి దోహద పడతాయన్నారు. కొత్త సంవత్సరం ఆందరూ విజయం బాటలలో పయనించారన్నారు. పిల్లలను బాల్యం నుంచి క్రీడల్లో ప్రోత్సహించాలని, ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కోట్ల రూపాయల వ్యయంతో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, సర్పంచ్ తుంగ ధర్మేందర్, మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి నారాయణశర్మ, గ్రౌండ్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి టౌన్‌షిప్ అభివృద్ధికి సమిష్టిగా కృషి

**అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు**



ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 29, ప్రభాత వార్త:** సంస్కృతి టౌన్‌షిప్ అభివృద్ధికి బ్లాక్ ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్‌రావు అన్నారు. పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్ రావు అధ్యక్షతన ఆదివారం కాలనీలోని ఎ 29 బ్లాక్ ఆవరణలో కాలనీ బ్లాక్ ప్రతినిధులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ప్రతి బ్లాక్ ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలను అసోసియేషన్ దృష్టికి తేవాలని కోరారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అసోసియేషన్‌తో పాటు మున్సిపల్ తరపున పరిష్కరించనున్నట్లు తెలిపారు. టౌన్‌షిప్ అభివృద్ధికి వెల్ఫేర్ అసోసియేషన్‌తో పాటు బ్లాక్ ప్రతినిధులమంతా సమిష్టి కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణతో పాటు కార్యవర్గ సభ్యులు కాలనీ బ్లాక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు కీర్తికి జాతీయ పురస్కారం

**కొందుర్గు, జనవరి 29, (ప్రభాతవార్త) :** కళా రంగంలో అందిస్తున్న సేవలను గుర్తించి షాద్‌నగర్ పట్టణానికి చెందిన పోమాల కీర్తి నటరాజ కళా నిలయం సంగీతం నృత్య శిక్షణ సంస్థ కళాకారిణికి జాతీయ పురస్కారం అందజేశారు. హుస్నాబాద్‌లో జరిగిన యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిల సందర్భంగా జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి పురస్కారాలను అందజేయడం జరిగింది. తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వలబోజు మోహన్‌రావు, తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు రాజ్‌కుమార్, డాక్టర్ వెంపటి శ్రావణి ప్రపంచ ప్రఖ్యాత నృత్య దర్శకురాలు గిన్నిస్ వరల్డ్ అవార్డు గ్రహీత చేతుల మీదుగా జాతీయ పురస్కారాన్ని అందుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు.

## జగ్గంగూడలో మోడిజీ మన్‌కీ బాత్ కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర బిజెపి కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, పలువురు నాయకులు

**శామీర్‌పేట, జనవరి 29, ప్రభాతవార్త :**

జగ్గంగూడ గ్రామంలోని 113వ పోలింగ్ బూత్ పరిధిలో మోడిజీ నిర్వహించిన మన్‌కి బాత్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర బిజెపి కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామంలో ప్రధానమంత్రి మోడీ నిర్వహించిన మన్‌కి బాత్ మోడీజీ కార్యక్రమంను మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణతో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, నాగరాజుచారి, సాయిబాబు, మండల స్థాయి నాయకులు మహేశ్, భాస్కర్, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, నవీన్, ప్రసాద్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన మహదేవుని ఆలయం

**కొడంగల్, జనవరి 29ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణంలోని మహదేవుని ఆలయం శివనామస్మరణతో మారుమ్రోగింది. శివమాల ధరించిన దీక్షలు చేపట్టిన శివసా ్వములు ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియమ నిష్టలతో 41 రోజుల పాటు నిత్యపూజలు అచరిస్తున్న శివభక్తులు మహాశిరాత్రి పర్వదినం సందర్భంగా శివభక్తులు ఆలయంలోని శివలింగానికి అభిషేకం, భజనలు, కీర్తనలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తనయుడు, మండల సర్పంచ్‌లు సంఘం అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ రమేష్‌రెడ్డి అద్వర్యంలో సుమారు 4 గంటల పాటు శివనామస్మ రణతో మారుమ్రోగించారు. అనంతరం భక్తులకు తీర్దప్రసాదాలతో పాటు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి శివస్వాములు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శివస్వాములు

# వైభవంగా నేతాజీ సుభాష్‌చంద్రబోస్, జాతీయ బాలికల దినోత్సవం


పురస్కార గ్రహీతలతో వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, రంజిత్, రాజశేఖర్‌రెడ్డి తదితర అతిథులు

నాంపల్లి, జనవరి 29 ప్రభాతవార్త : భారత స్వరాజ్యం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమికొడితేనే వస్తుం దని, గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని నమ్మి, తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి పోరుబాటపట్టి ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని, భారత జాతీయ సైన్యాన్ని స్థాపించి పోరాడిన గొప్ప భారత స్వాతంత్ర్య సమరయోధుడని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు అన్నారు. ఆర్.కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షుడు డా. రంజిత్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి, జాతీయ బాలికల దినోత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తూ మన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, కళలను, భారతజాతి ప్రతిష్టను నేటి, భావితరాలకు అందించేందుకు చేస్తున్న అవిరళకృషి అద్భుతం, అనితరసాధ్యమని కొనియాడారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా. రంజిత్ నిర్వహణలో లయన్ చిల్లా రాజశేఖరరెడ్డి సభాధ్యక్షతన తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డా. రంజిత్, వెంకటేశ్వరరావు, మంజుల, రాధిక, సూర్య, పరిమళ, ప్రశాంతి, జానకీరామ్, ఆచారి తదితరులతో కలిసి భారతజాతి చరిత్ర, సంస్కృతిక కళలను చాటి చెబూతూ ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య, సంగీత ప్రదర్శనలలో పాల్గొ న్న కళాకారులను, గురువులను నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఎక్సలెన్సీ అవార్డులు, గోల్డ్‌మెడల్స్, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ సాంస్కృ తిక ప్రదర్శనలను ఆహుతులను ఎంతగానో అలరించి ఆకట్టుకున్నాయి.

## బోర్డు అభివృద్ధికి కృషి చేస్తా: రామక్రిష్ణ


6వ వార్డు సాయిబాబా కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

అడ్డగుట్ట, జనవరి 29 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. ఆదివారం 6వ వార్డులో రూ.40 లక్షల వ్యయంతో సీసీరోడ్డు, రూ.26 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మాజీ బోర్డు ఉపాధ్యక్షురాలు భానుక నర్మధ, బిజెపి నేతలు భానుక మల్లికార్జున్, బాణాల శ్రీనివాస్ రెడ్డి, కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాళ్ల పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు : ఎమ్మెల్యే సాయన్న


1వ వార్డు చింతల్ బస్తీలో ప్రజాసమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సాయన్న, జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, జనవరి 29 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. ఆదివారం 1వ వార్డు చింతల్ బస్తీ,పెద్దతోకట్ట ప్రాంతాల్లో ఆయన పర్య టించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. చింతల్ బస్తీలో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు అర్థాంతరంగా నిలిచి పోయాయని మాజీ బోర్డు ఉపాధ్యక్షుడ జక్కుల మహేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే ఆయన స్పందించి సిఈఓ మధుకర్ నాయక్‌తో మాట్లాడి అర్ధాంతరంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మారెక్కట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నివేదిత, ముప్పిడి మధుకర్, సదానంద్ గౌడ్, బస్తీ పెద్దలు బలరామ్, క్రిష్ణ, బాబురావ్, రఘునాథ్, మధు, ప్రకాశ్, మహేందర్, మోహన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 317 బాధితులకు న్యాయం చేయాలి

### జీవో నెంబర్ 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం డిమాండ్


మహాధర్నాలో ప్రసంగిస్తున్న నాగేశ్వరరావు

ధర్నాచౌక్, జనవరి 29, ప్రభాతవార్త: జీవో నెంబర్ 317 ను తక్షణమే సవరించి, బాధితులకు న్యాయం చేయాలని జీవో నెంబర్ 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికత మా జన్మహక్కు అనే నినాదంతో జీవో నెంబర్ 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం, తెలంగాణ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేసించి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నియామకాలు, స్థానికత కోసం జరిగిందని గుర్తు చేశారు. స్థానికత పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో స్థానికులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చదివింది ఎక్కడో ఉద్యోగం అక్కడే కల్పించాలని, స్థానికత ఆధారంగానే ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లు, కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. 317 జీవోను తక్షణమే సవరించి బాధితులకు న్యా యం చేయాలని, లేనిపక్షం ఫిబ్రవరి 3 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలను అడ్డుకునేందుకు అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో 317 జీవో ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుపతిరావు, ఎస్‌టియూ రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్, ఎస్‌టియూ ఎంఎల్‌సీ అభ్యర్థి బి.భుజంగరావు, సంఘం ట్రెజరర్ వినోద, నేతలు మల్లేష్, వినోద్, జెస్సికారాణి, సూర్య పాల్గొన్నారు.

## డివిజన్ సమగ్రాభివృద్ధికి చర్యలు: కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, జనవరి 29 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని జిఎ-1 కాలనీలో పర్యటించిన అనంతరం కార్పొరేటర్ మాట్లా డుతూ డివిజన్ పరిధిలోని సమస్యలన్నింటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్క రిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, రామరాజు, వెంకట్ కులకర్ణి, పాపిరెడ్డి, నీరజ, మంజుల, వనజ, సంధ్య, లక్ష్మి, వినయ్, నాగరాజు, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, జనవరి 29 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 30వ తేదీ సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కేశవగిరి ఫీడర్ పరిధిలో,12 నుంచి 2 గంటలు వరకు షాజహాన్ ఫీడర్ పరిధిలో, 3 నుంచి 5 గంటలు వరకు డార్లిలింగ్ ఫీడర్ పరిధిలో,2 నుంచి 4 గంటలు వరుక అన్వర్ కాలనీ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని చార్మినార్ సిబిడి అధికారులు తెలిపారు.అత్తాపూర్ 11 కెవి ఫీడర్ పరిధిలో 10 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు,మదీనా ఫీడర్ పరిధిలో 10 నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు,దూద్‌బౌలి,రూప్‌లాల్ బజార్,హైకోర్టు ఫీడర్ల పరి ధులలో 2 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు అధికారులు తెలియజేశారు.

## శాలివాహన వాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా చల్లూరి రఘునందన్ రెడ్డి


ప్రమాణ స్వీకారం చేస్తున్న చల్లూరి రఘునందన్‌రెడ్డి

మలక్‌పేట, జనవరి 29 ప్రభాతవార్త: ము సరాంబాగ్ శాలివా హన వాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా చల్లూరి రఘునందన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సంద ర్భంగా శనివారం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రఘునందన్‌రెడ్డితో ఇన్స్టాలేషన్ అధికారి టి.చక్రపాణి ప్రమాణస్వీకారం చేయించారు. కార్యదర్శిగా ప్రేమ్‌కుమార్‌యాదవ్, కోశాధికారిగా సదానందం కురుమ, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్‌రెడ్డి, జగదీశ్వర్, నరసింహారెడ్డి ,లచ్చయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అంజయ్య, కమలాకర్, పిఆర్‌ఓలుగా హంసరాజ్, మురళి, డైరెక్టర్లుగా రామాచారి, రామ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, శేషు యాదవ్, మాధవరావు, గంగాధర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రాఘవరెడ్డి, పుష్పలత, కే.లక్ష్మారెడ్డిలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, మాజీ కార్పొరేటర్ తీగల సునరితరెడ్డిలు హాజరయ్యారు. నూతన కమిటీ అధ్యక్షుడిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తీగల అజిత్ రెడ్డి, బొక్క మధుసూదన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వంగల ప్రవీణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, గౌర శశిధర్, పవన్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ మార్కెట్ కమిటీ క్యాలండర్ ఆవిష్కరణ



మలక్‌పేట్, జనవరి 29 ప్రభాతవార్త: హైదరాబాద్ మార్కెట్ కమిటీ ఆధ్వ ర్యంలో రూపొంది చిన నూతన సంవత్సర కేలండర్‌ను హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితా నాయక్, వైస్ చైర్మన్ భూమేష్, ఎస్‌జిఎస్ దామోదర్, డైరెక్టర్లు నరేష్, సల్మాన్ ఖాన్, ఏజిఎస్ యాదగిరి, రాము యాదవ్, ప్రవీన్, గ్రేడ్..3 కార్యదర్శి రవీందర్‌రెడ్డి తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అనితా నాయక్ మాట్లాడుతూ రైతులకు ఎల్లవేలల అందుబాటులో ఉండి వారికి మెరుగైన గిట్టుబాటు ధరను ఇప్పించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

## ఫ్రెండ్‌షిప్ క్రికెట్ మ్యాచ్‌లో విద్యుత్ సౌధ జట్టు విజయం


59 బంతుల్లో 11 ఫోర్లతో 82 పరుగులు చేసిన వంశీమోహన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త: ఆదివారం జరిగిన టిఎస్ ఫ్రెండ్‌షిప్ కప్ 2022-23 తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీస్ (టిఎస్‌సిఎస్) జట్టుకు విద్యుత్ సౌధ మధ్య మధ్యాహ్నం 1.30 గంటలకు వాటర్‌వర్క్స్ అంబర్ పేట్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో టిఎస్‌సిఎస్ జట్టు ఓడిపోయింది. టిఎస్‌సిఎస్ మొదట బ్యాటింగ్ చేయగా, 20 ఓవర్లలో 151/6 స్కోర్ చేసింది. తరువాత బ్యాటింగ్‌కు దిగిన విద్యుత్ సౌధ జట్టు 18.5 ఓవర్లలో 152/6 స్కోర్ చేసి విజయం సాధించింది. టిఎస్‌సిఎస్‌కు చెందిన సి.వంశీమోహన్‌రెడ్డి ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా 59 బంతుల్లో 11 ఫోర్లతో 82 పరుగులు చేశాడు.

## సంక్షేమ పథకాలు కింది స్థాయి కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి

యూసుఫ్‌గూడ, జనవరి 29, ప్రభాతవార్త : బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కింది స్థాయి నుంచి నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసుకువెళ్ళి పథకాలను అర్హులకు అందేలా చూసే భాద్యత వారిపై ఉందని జూబ్లీహిల్స్ శాసన సభ్యులు, బిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటిగోపినాథ్ అన్నారు. ఆదివారం రహ్మత్‌నగర్ డివిజన్ బూత్‌కమిటి సమావేశాన్ని డివిజన్‌లోని హెచ్‌ఎఫ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటుచేశారు. దీనికి స్థానిక ఎమ్మేల్యేతో పాటు కార్పోరేటర్ సిఎన్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ బస్తీల కాలనీలలో ఇంటింటికి అందాయని ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కంచుకోటగా మారడానికి ప్రతికార్యకర్త ఎంతో కష్టపడ్డారని ప్రశంసించారు. డివిజన్‌లో జరుగుతున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణ శాశ్వత నీటి సమస్యకోసం రిజర్వాయర్ దళితుల కోసం దళిత్ స్టడీ సర్కిల్, పేద ప్రజల కోసం మల్టి పర్పస్ ఫంక్షన్‌హాల్ ఇలా కోట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికపుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మన్సూర్, ప్రధాన కార్యదర్శులు సుబ్బరాజు, సింగారి శ్రీనివాస్, నాయకులు నాగరాజు, షరీఫ్, రవిశంకర్, ధనూజ, జాబర్ హుస్సేన్, గని, తదితరులు పాల్గొన్నారు.

## గుర్రపు డెక్క ఆకులతో హ్యాండీ క్రాఫ్ట్స్ వస్తువుల తయారీ


పనికి రాని గుర్రపు డెక్కతో తయారు చేసిన వస్తువులను పరిశీలిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 29 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ సంద చెరువు నుండి తొలగించిన వ్యర్థ గుర్రపు డెక్క ఆకులతో ఓ సంస్థకు చెందిన ప్రతినిధులు చక్కని హ్యాండి క్రాఫ్ట్ వస్తువులను తయారు చేసి ప్రశంసలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లెలగూడలోనున్న సంద చెరువులో ఇబ్బడిముడిగా విస్తరించిన గుర్రపు డెక్క ఆకును తొలగించడానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సూచనల మేరకు ముందుకు వచ్చిన అలివ్ సంస్థ ప్రతినిధులు ఇటీవల వాటిని తొలగించారు. అయితే తొలగించిన గుర్రపు డెక్కతో చక్కని హ్యాండ్ పర్సులు, బుట్టలు తయారు చేసిన సంస్థ ప్రతినిధులు ప్రభావతి, మోహన్‌రెడ్డిలు ఆదివారం వాటిని జిల్లెలగూడలోని మంత్రి సబితారెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో వాటిని పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి సంస్థ ప్రతినిధులను ప్రశంసించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని అన్నారు.

## ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాలను జరుపుకుంటున్నారు : రాకేష్ తివారీ


పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ రాకేష్ తివారీ,భక్తులు

చార్మినార్, జనవరి 29 ప్రభాతవార్త : ప్రజలు కలిసి మెలిసి ఐకమత్యంతో ఉత్సవాలను జరుపుకుంటున్నా రని భాగ్యనగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ రాకేష్ తివారీ అన్నారు.వసంత పంచమి సందర్బంగా మీరాలం మండి బెంగాలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాతబస్తీ మీరాలంమండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయంలో ఆవరణలో జరిగిన శ్రీ సరస్వతీ దేవి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.మీరాలం మండి శ్రీ మహంకాళేశ్వర మందిరం కమిటి చైర్మన్ గాజుల అంజయ్యతో కలిసి శ్రీ సరస్వతి దేవి విగ్రహానికి రాకేష్ తివారీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి,సంప్రదాయాలు చాలా గొప్పవని తెలిపారు.ప్రజలు ఎంతో ఐకమత్యంతో ఉత్సవాలను నిర్వహించుకుంటున్నారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బెంగాలీలు పాల్గొన్నారు.

## చార్మినార్ ఎసిపిగా రుద్ర భాస్కర్



చార్మినార్, జనవరి 29 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో అత్యంత కీలకమైన చార్మినార్ డివిజన్ ఎసిపిగా రుద్ర భాస్కర్ నియమితులయ్యారు.చార్మినార్ డివిజన్ నూతన ఎసిపిగా నియమితులైన రుద్ర భాస్కర్ పాతనగరంలోని కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ సిఐగా మూడు సంవత్సరాలు,చాంద్రాయణగుట్ట ఇన్‌స్పెక్టర్‌గా రెండు సంవత్సరాలు,బహదూర్ పుర పోలీస్ స్టేషన్ డిఐగా కొద్ది నెలలు పని చేశారు.సంవత్సరం నుంచి ట్రాఫిక్ అడ్మిన్‌గా విధులు నిర్వహిస్తున్న రుద్ర భాస్కర్ చార్మినార్ డివిజన్ నూతన ఎసిపిగా నియమితులయ్యారు.చార్మినార్ ఎసిపిగా నియమితులైన రుద్ర భాస్కర్ మాట్లాడుతూ అందరి సహకారంతో పాతబస్తీలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. సిసిఎస్ ఎసిపిగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఆర్ దామోదర్ రెడ్డి మీర్‌చౌక్ డివిజన్ ఎసిపిగా నియమితులయ్యారు.చార్మినార్ ట్రాఫిక్ ఎసిపిగా ఉన్న శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో నల్గొండ డిటిసిలో విధులు నిర్వహిస్తున్న కె.శ్రీనివాస్ రావు (సౌత్ జోన్) చార్మినార్ ట్రాఫిక్ ఎసిపిగా నియమితులయ్యారు.చార్మినార్ ట్రాఫిక్ ఎసిపిగా నియమితులైన శ్రీనివాస్‌రావు గతంలో చార్మినార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు.

## తెలంగాణ కోసం విశ్వబ్రాహ్మణులు చేసిన త్యాగాలను మరువొద్దు

### జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి


సమావేశానికి హాజరైన జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

సరూర్‌నగర్, జనవరి 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వ బ్రాహ్మణులు అందించిన సేవలు, త్యాగాలను ఎవ్వరూ మరువవద్దని జాతీయ బిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ తోట జంగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన విశ్వ బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం నాలుగవ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ పునాది వేయగా ఉద్యమంలో శ్రీకాంతచారి తొలి అమరుడయ్యాడని గుర్తు చేశారు. సాధించుకున్న తెలంగాణలో ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులను చిన్న చూపు చూడొద్దనీ 50 ఏళ్ళకే విశ్వ బ్రాహ్మణులకు పింఛన్లు ఇవ్వాలనీ, అర్హులందరికీ రుణాలు, డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిలు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్మోహనచారి, కార్పొరేటర్లు పసునూరి బిక్షపతిచారి, తోట శ్రీధర్‌రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, భాగ్యనగర్ డైరెక్టర్ యెల్చల సుదర్శన్‌రెడ్డి, జెనిగె మల్లేష్ యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వేములకొండ జంగాచారి, గన్నోజు రాజుచారి, పులియోజు వెంకటాచారి, కసాజు నాయనాచారి, నారభోజు బ్రహ్మచారి, నరేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో చిన్ననాటి నుంచే సనాతన ధర్మం, ఆధ్యాత్మిక విలువలను నేర్పించాలి

చిక్కడపల్లి, జనవరి 29 ప్రభాతవార్త: పిల్లల్లో చిన్ననాటి నుంచే సనాతన ధర్మాన్ని, ఆధ్యాత్మిక విలువలపై వారిలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్య త తల్లిదండ్రులైనే ఉందని ప్రముఖ విద్యావేత్త, న్యూఎరా విద్యాసంస్థలు, సెయింట్ ఆడమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సెయింట్ ఆడమ్స్‌స్కూల్ పేరెంట్స్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడు తూ పిల్లల భవిష్యత్తు కోసం వారి తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించారని, అప్పుడే వారి భవిష్యత్తు బంగారు మయం అవుతుందని అన్నారు. పిల్లలకు అబ్దుల్‌కలాం, స్వామివివేకానంద్ లాంటటి మహనీయుల చరిత్రను తెలియజేయవలసిన అవసరం ఉందని, అప్పుడే వారిలో గొప్ప మార్పు వస్తుందన్నారు. పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌ల నుంచిచి దూరం చేయాలంటే పుస్తకాలను చేరువచేయాలని, తద్వారా వారిలో చదువుపై ఆసక్తి పెంచే అవకాశం ఉంటుందన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాసనిపుణులు, గాయకుడు కడియాల ప్రభాకర్ మాట్లాడు తూ పిల్లల్లో వ్యక్తిత్వ వికాసంపై చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు.

## ఘనంగా ప్రారంభమైన క్వాజా వెంకటదాసు దర్గా ఉత్సవాలు


బోరబండలోని క్వాజా వెంకటదాస్ దర్గా 36వ వార్షికోత్సవంలో గంధాన్ని ఊరేగిస్తున్న భక్తులు

యూసుఫ్‌గూడ, జనవరి 29, ప్రభాతవార్త : బోరబండలోని క్వాజా వెంకటదాసు దర్గా(పిలిదర్గా) 36వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆరాధన ఉత్సవాలు సందర్భంగా దర్గా ప్రాంతంలో రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరించి ముస్తాబు చేశారు. ప్రతి ఏటా శివరాత్రికి 20రోజుల ముందు ఆరాదన ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ అనీ వివిధ మతస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వలన పిలి దర్గా ఉత్సవాలు మతసామరస్యాన్ని చాటుతున్నాయని ట్రస్ట్ చైర్మన్ ఇ శ్రీనివాస్‌గౌడ్ చిస్తి తెలిపారు.ఉమ్మడి మెదక్ జిల్లా వట్ పల్లిలో కొలువైన హాజరత్ సయ్యద్ షామహ్మద్‌క్వాజా ఆయుబ్ సాహేద్ చిల్లా చిస్తి ఉన్‌నయిబి కలందర్ మీర్జాయి రహ్మతుల్లా అలయ్‌దర్గాకు ప్రతిరూపాల్ని సైట్ 3లో 36ఏళ్ళక్రితం ఏర్పాటుచేశారు. అప్పటినుండి శివరాత్రికి ఆరాదన ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. నగరంలోని ఆగాపుర,బోయగూడ దర్గాలకు చెందిన పీఠాదిపతులు హాజరయ్యారు. ఆదివారం ఉదయం నుంచే దర్గాలో ప్రత్యేక ప్రార్థనలతో పాటు కురాన్ పట్టణం ప్రసాద వితరణ జరిగింది. ఈకార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు భోజనంతో పాటు వసతులని కూడా ఏర్పాటుచేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీనివాస కల్యాణ మహోత్సవం


మోతీనగర్ కమ్యూనిటీ హాల్లో శ్రీ శ్రీనివాసకళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న పీఠాదిపతులు శ్రీశ్రీశ్రీసచ్చిదానంద సరస్వతి స్వామి

యూసుఫ్‌గూడ, జనవరి 29, ప్రభాతవార్త : మోతీనగర్ ప్రాంతంలో ఆదివారం శ్రీనివాస కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిమంది భక్తులు శ్రీనివాసుని కళ్యాణం చూసి తరించిపోయారు. మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు, శ్రీశ్రీనివాస కళ్యాణం ట్రస్ట్ కోఆర్డినేటర్ నలమాల్పు అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమం శ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశ్శీసులతో ఏర్పాటుచేశారు. ఉదయం 7:30గంటలకు మోతీనగర్‌లోని శంకర మఠం నుండి పురవీధులల్లో స్వామి వారిని పల్లకిలో ఊరేగింపుగా మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌వరకు బ్యాండు మేలాలతో భక్తుల కోలాహాలల మధ్య తీసుకుని వచ్చి కళ్యాణం జరిపించారు. వేదపండితుల మంత్రోచ్చరణలతో ఉదయం 10గంటలకు శ్రీశ్రీనివాస కళ్యాణం, అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులకు ప్రసాదాలతో పాటు వేదపండితుల ఆశీస్సులను అందజేశారు. ఆప్రాంతం అంతా భక్తి పరవశంతో మునిగి పోయింది.అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకళ్యాణ మహోత్సవంలో పలువురు రాజకీయ నాయకులతో పాటు పలు వురు ప్రముఖులు సంక్షేమ సంఘాల నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కళాసంస్థలు సంస్కృతి, సంప్రదాయాలను విస్తరించడానికి కృషి చేయాలి


అతిథులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, జనవరి 29 ప్రభాతవార్త: కళాసంస్థలు సంస్కృతి, సంప్రదాయాలను విస్తరిం చాల్సి అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీ రాజ రాజేశ్వరి మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ సంగీత దర్శకులు కాకాని శివ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. నిర్వాహక సంస్థ అధినేత టి.గోవిందరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 'అమ్మా అని అరచినా ఆలకించవేమమ్మా' పేరుతో నాడు-నేడు సినీ సంగీత విభావరి కార్యక్రమం మధుర గాయకుడు టి.గోవిందరావు స్వరసారథ్యంలో జరిగింది. సుప్రసిద్ధ గాయకుడు చంద్రతేజ, సంగీత దర్శకులు కాకాని గానం చేశారు. అతిథులను స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంగీత విభావరిలో గాయనీ గాయకులు ప్రముఖ గాయనీమణి అభిఖ్య, సి.రాగరేఖ, జి.అప్పలస్వామి, ఎ.సుబ్రహ్మణ్యం, ఎం.నంద గోపాల్, జి.శ్రీనివాస్, కె.శేషసాయి, జి.రామకృష్ణ, అడ్డాల శ్రీనివాస్, ఎస్.చంద్రశేఖర్, జి.హనుమంతరావు, టిఎస్.వాణిశి, కె.వర్ధిని, ఎ.గాయత్రి, జి.శైలజ, ఎ.పి.లక్ష్మీదేవి, ఎ.అన్నపూర్ణ, ఎం.శ్రీదేవి, కె.పద్మావతి, ఎం.రాజ్యలక్ష్మి, డాక్టర్ సిహెచ్.జలజ, ఎస్.శారద, డాక్టర్ టి.ఉషశ్రీ, టి.వసుధశ్రీ, ఎస్.లలిత, ఆర్.లక్ష్మి, సిహెచ్.నాగజ్యోతి, ఎం.మాధురి, కే.వేద, కె.వైష్ణవి గానం చేశారు. కార్యనిర్వాహకులుగా ఆర్.శైలజ శ్రీనివాస్ వ్యవహరించారు.

## చంపాపేట స్మశాన వాటిక అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభం

### ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో చంపాపేట వాసులు

సైదాబాద్, జనవరి 29 ప్రభాతవార్త: చంపాపేటలోని స్మశాన వాటిక అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని రూ.43 లక్షలను మంజూరు చేయించడంతో చంపాపేట వాసులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దహన సంస్కారాల కోసం అవసరమయ్యే సదుపాయాల కల్పనతో పాటు స్మశాన వాటికను ఆధునీకీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల రఘుమారెడ్డి, ముడుపు రాజిరెడ్డి, రోజా రెడ్డి, మంద సత్యానారాయణరెడ్డి, దాసరి కృష్ణారెడ్డి, సామ శ్రీకాంత్‌రెడ్డి, గూడూరు మధుసూధన్‌రెడ్డి, సామ రంగారెడ్డి, సామ యుగేందర్‌రెడ్డి, జిట్ట తిరుపతిరెడ్డి, జంగయ్య, చిరంజీవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం రవీంద్రనగర్ బస్తీవాసుల వినతి


సమస్యలపై డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బస్తీవాసులు

తార్నాక, జనవరి 29 ప్రభాతవార్త: రవీంద్రనగర్, పార్థివాడ బస్తీవాసులు బస్తీలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర నాయకులు మోతె శోభన్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా డ్రైనేజీ పైపులైన్, రోడ్డు నిర్మాణం పనులను చేయించాలని వారు డిప్యూటీ మేయర్‌ను కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. గతంలో స్మశానవాటిక, రోడ్డు పనులు చేయించిన డిప్యూటీ మేయర్‌ను వారు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు పాల్గొన్నారు.


ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనల్లో పాల్గొన్న చిన్నారులతో ధనలక్ష్మి, సంధ్యారాణి, అనంతలక్ష్మి



శివపార్వతుల కళ్యాణత్సవంలో పాల్గొన్న నాయకులు

## కళ్యాణం.. వైభోగం

**శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న నేతలు**

**నందిగామ జనవరి29,ప్రభాతవార్త :** నందిగామ మండలం చేగూరు గ్రామంలో ఉన్న శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం కనుల పండువుగా సాగింది.ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఉమ్మడి మండలాల మాజీ జడ్పివైస్ చైర్మన్ ఎన్.నవీన్ రెడ్డి,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,కొత్తూరు ఎంపిపి పిన్నింటి మధుసూధన్ రెడ్డి,హాజరై స్వామి వారి పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం అవతరించిన శివపార్వతుల దీవెనలు ప్రజలందరిపై ఉండాలని అందరికి మంచి జరిగేలా దీవించమని వేడుకున్నారు.ఈ వేడుకల్లో బుయ్యనీ విరేందర్ గౌడ్,మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు పబ్బె శ్రీశైలం ,పబ్బె నరేందర్,పురోహితులు వీరేశం పంతులు,కరుణాకర్,మల్లిఖార్జున్ పంతులు గ్రామస్థులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీర్లపల్లి ఎస్సీకాలనీకి వెలుగులు

**కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించిన సర్పంచ్**



ఎస్సీ కాలనీలో కొత్త ట్రాన్స్ ఫార్మర్‌ను బిగిస్తున్న సిబ్బంది

**నందిగామ జనవరి29,ప్రభాతవార్త :** నందిగామ మండలం వీర్లపల్లి ఎస్సీ కాలనీలో ఆదివారం సర్పంచ్ చిందం రాములమ్మ కొత్త ట్రాన్స్ ఫార్మర్‌ను బిగించారు.గత కొన్నాళ్లుగా కాలనీలో తీవ్ర లోవోల్టేజీ సమస్య తలెత్తడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూగ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.వీర్లపల్లిని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.కాలనీలో నూతన ట్రాన్స్ ఫార్మర్ బిగించి కరెంటు సమస్య తీర్చినందుకు విద్యుత్ ఏడి రవి కుమార్,ఎఈ శ్రీధర్‌కు విద్యుత్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిందం నర్సింలు,మల్లేష్,శ్రీశైలం,వెంకటేష్, మల్లేష్, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జనవరి29,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బ్యాగరి ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడంతో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దహన సంస్కారాల కోసం 3వేల రూపాయలు,ఎంపిపి 2వేల రూపాయలు మొత్తం రూ.5వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగయ్య,మాజీ ఉప సర్పంచ్ మల్లేష్,వార్డు మెంబర్ మల్లేష్,నాయకులు సప్పిడి రమేష్,పరమేష్,యాదయ్య, శేఖర్, వీరారెడ్డి, మధు, జంగయ్య, మల్లేష్, కృష్ణ పాల్గొన్నారు.

## నేడు బిటి రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**తలకొండపల్లి జనవరి29,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గేటు వయా పడకల్ ,చెవులపల్లి శివారు వరకు బిటి రోడ్డు పనుల శంకుస్థాపనకు సోమవారం ఉదయం 9 : 30 గంటలకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్ మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు, మండల గ్రామ వివిధ కమిటీ అధ్యక్షులు,సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు,వార్డు మెంబర్లు,కార్యకర్తలు,నాయ కులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మహిళ మండలి భవనం నిర్మించాలని వినతి



మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్నకాలనీవాసులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 29, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ 10 వ వార్డులో మహిళ మండలి భవనం, ఎస్‌టీఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మించాలని కాలనీవాసులు మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కమ్యూనిటీ హాలు నిర్మాణం కొరకు ఇంజినీరింగ్ అధికారులు సర్వేచేసిన స్థలంలోనే అక్రమంగా భవన నిర్మాణ కార్మిక సంఘం భవనం నిర్మిస్తున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రజాప్రయోజనాల కొరకు కేటాయించాల్సిన స్థలాన్ని మేస్త్రీ సంఘం వారు అక్రమించడం దారుణమని అన్నారు. మేస్త్రీ సంఘం చేపట్టిన నిర్మాణాపనులను తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఆ స్థలంలో 10 వ వార్డు ప్రజల కొరకు కమ్యూనిటీ హాలు నిర్మించాలని మున్సిపల్ అధికారులను మంత్రి ఆదేశించినట్లు తెలిపారు.

## కేవీపీఎస్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

**కొడంగల్,జనవరి 29ప్రభాతవార్త**

కేవీపీఎస్ అద్వర్యంలో 2023 నూతన సంత్సర డైరిని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఉప్పలి మల్కయ్య అవిష్కరించారు.ఆదివారం పట్టణంలోని ఐబీ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య,అంబేద్కర్ యువ జన సంఘం తాలూకా అధ్యక్షులు యు.రమేష్‌బాబు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తూర్ చంద్రప్ప, కేవన్‌పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్,లక్ష్మయ్య, చెన్న య్యలతో కలిసి నూతన సంవత్సర డైరీని అవిష్కరించారు.ఈ సందర్బంగా ఏవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతు కేవీపీఎస్ జిల్లాలో అనేక సామాజిక ఉద్యమాలు నిర్మించి ఫలితాలు సాధించిన సంస్థగా నిలిచిందన్నారు.సామాజిక అణిచివేతకు ఆర్థిక దోపిడికి వ్యతిరేకంగా కేవీపీఎస్ నిర్మించే అన్ని పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



నూతన సంవత్సర డైరీని ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు



ఓపెన్ యూనివర్శిటీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న లర్నింగ్ సెంటర్ కో ఆర్డినేటర్ చిన్న సోమన్న

## విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన

**వికారాబాద్ జనవరి 29, ప్రభాతవార్త;** శ్రీ అనంత పద్మనాభ కళాశాల మేనేజ్ మెంట్ వారి సౌజన్యంతో ఆదివారం నాడు వికారాబాద్‌లోని శ్రీ అనంత పద్మనాభ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన లర్నింగ్ సెంటర్ కో ఆర్డినేటర్ శ్రీ చిన్న సోమన్న ప్రత్యేక క్లాస్‌తో పాటు సెంటర్‌లో గల కౌన్సిలర్‌లు పాల్గొని విద్యార్థులకు భవిషత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాల పై అవగాహన కల్పించారు. అలాగే లర్నింగ్ సెంటర్లో గాని, ఓపెన్ యూనివర్సిటీలో గాని విద్యార్థులకు ఎదురయ్యే అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. విద్యార్థుల అభిప్రాయాలు కూడా తీసుకోవడం మరియు విద్యార్థులకు కౌన్సిలర్‌లకు మధ్య మంచి పరిచయాలు పెంచడం కూడా ఈరోజు సమావేశం ఉద్దేశ్యం. ప్రస్తుతం 2023-24 సంవత్సరంలో ఓపెన్ యూనివర్సిటీ వారు న్యాక్ వారి అ నుమతి పొందే నిమిత్తం మార్చి నెలలో సందర్శించడం జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థుల అభిప్రాయాలకు ప్రముఖ పాత్ర ఉంటుందని వారి మేలే మా లక్ష్యంగా ఈరోజు వారితో ముచ్చటించడం జరిగిందని చెప్పడానికి సంతోషిస్తూ ఈ ప్రకటన విడుదల చేయడం జరిగిందన్నారు.అలాగే విద్యార్థులు ట్యూషన్ ఫీజు బకాయిలు చెల్లించకుంటే వచ్చే నెల 6వ తేదీ వరకు చెల్లించవచ్చని వారు పేర్కొన్నారు,ఈ సమావేశంలో కళాశాల ప్రినిపాల్ డాక్టర్ జె. మందారిక, డైరెక్టర్ శ్రీజి.అంజయ్య కౌన్సిలర్లు శ్రీపి.నాగరాజు,బి.కృష్ణయ్య,విద్యార్థులు పాల్గొన్నారు,

## క్రీడలు మానసిక ఎదుగుదలకు దోహదం

**మొయినాబాద్ జెడ్పీటీసి కాలే శ్రీకాంత్**



బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభిస్తున్న దృశ్యం

**మొయినాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** క్రీడలు మానసిక ఎదుగుదలకు, మానసీక ఉల్లాసానికి దోహదపడుతాయని, యువత క్రీడలతో మత్తుకు, మద్యపానాలకు దూరమౌతారని, మొయినాబాద్ జెడ్పీటీసి కాలే శ్రీకాంత్ అన్నారు, మండల పరిదిలోని సురంగల్ గ్రామంలో గ్రామానికి చెందిన ఇద్యపు బ్యాగరి బాబయ్య మరియు వారి కోడుకు యాదయ్యల జ్ఞాపకార్థం తెలంగాణ ఆగ్రో రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో శ్రీనివాస్ మరియు వారి కోడుకులు కలిసి ఆదివారం సురంగల్ ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు, మొత్తం గ్రామ స్దాయిలో టోర్నమెంట్‌లో 8 జట్లు పాల్గొన్నాయి, క్రికెట్ టోర్నమెంట్ ముఖ్య అతిధిగా విచ్చేసిన కాల శ్రీకాంత్ ఈ సందర్బంగా యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఎంతో దోహదపడుతాయని చెప్పారు, ఒకే గ్రామంలో అందరు కలిసి టోర్నమెంట్‌లో పాల్గోనడం వల్ల ప్రతి ఒక్కరి మద్య స్నేహభావ సంభందాలు ఏర్పడుతాయని, అన్నారు, గ్రామంలోని యువత అంతకలిసి కట్టుగా క్రీడల్లో పాల్గోన్నప్పుడు వారి యొక్క నైపుణ్యం భయటికి వస్తుందని, అత్యుత్తమ ప్రతీభ కనపరిచిన వారు అంతా కలిసి ఒక్క జట్టుగా ఏర్పడి మండల, జిల్లా, రాష్ట్ర స్దాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు, క్రీడల్లో రాణించిన అత్యుత్తమ ఆటగాలకు సమాజంలో గుర్తింపుతో పాటు మంచి పేరు వస్తుందని తెలిపారు, క్రీడలు ఆడేటప్పుడు ప్రత్యర్దుల టీమ్‌తో మంచి స్నేహపూర్వకంగా ఆడాలని క్రీడల్లో మంచి నైపుణ్యం సాధించిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందు వరుసలో ఉందన్నారు, గ్రామాల్లో యువతను మత్తు పానీయాలకు దూరంగా ఉండే విధంగా క్రీడలు దోహదపడుతాయి, క్రీడల్లో నైపుణ్యతను వెలికి తీయడానికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిందన్నారు, గ్రామాల్లోని క్రీడా మైధానాలను ప్రతి యువత సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్బంగా సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ ఎం.ఎ రావు, నిర్వహకులు బి.వినోద్ కుమార్, గ్రామాల్లోని వివిధ రాజకీయ నాయకులు, యువకులు ఈ టోర్నమెంట్ లో పాల్గోన్నారు,

## క్రీడలతోనే శారీరక దృఢత్వం పెంపు



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్

**షాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :**

క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని సర్పంచ్ కిష్టారెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామంలో సహాయ డిజిటల్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు క్రీడలు ఆడాలని, ఏ ఆట అయినా పర్వాలేదు క్రీడలు అలవాటుగా మార్చుకోవాలని, ఈ క్రీడలు మనిషి శారీరక దృడత్వాన్ని, మానసిక స్థైర్యాన్ని పెంచుతాయని తెలిపారు. క్రీడలు స్ఫూర్తి జీవితాన్ని నేర్పిస్తుందన్నారు. ఆటల్లో గెలుపోటములు జీవితంలో ఒడిదుడుకులను ఎలా అధికమించాలో పేర్పిస్తాయన్నారు. దేశ ఔనత్యాన్ని పెంపొందించే విధంగా క్రీడల్లో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో స్పన్సర్ ఉమర్, గ్రామస్థులు రాంచంద్రారెడ్డి, యాదిరెడ్డి, ఇనాయత్, నర్సింలు, భీమయ్య తదితరులు ఉన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన సోలిపేట్



సోలిపేట్‌లో పూజలో పాల్గొన్న స్వాములు

**షాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :**

హరహర మహాదేవ అంటూ సోలిపేట్ గ్రామం శివనామస్మరణతో మార్మోగింది. షాబాద్ మండల పరిధిలోని సోలిపేట్ గ్రామంలో ఆదివారం శేఖర్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో శివయ్య పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వాములు పాడిన పాటలకు భక్తులు మంత్రముగ్దులయ్యారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల స్వాములు తదితరులు ఉన్నారు.

## నిరసన ధర్నాను విజయవంతం చేయండి

**కొందుర్గు, జనవరి 29, (ప్రభాతవార్త) :** మండల కేంద్రం శివారులోని సర్వే నెంబర్ 237లోని భూమిని సర్వే చేసి కబ్జా చూపించాలని లబ్ధిదారులు కోరుతున్నా అధికారులు స్పదించకపోవటం నిరసిస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన ధర్నాను లబ్ధిదారులతో కలిసి నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య తెలిపారు. అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొని విజజయవంతం చేయాలని ఆయన కోరారు.



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న నాయకులు

## ఘనంగా బిక్కన్‌సాహెబ్ గంధోత్సవం

**మాడ్గుల, జనవరి 29,ప్రభాతవార్త:** మండలంలోని ఆర్కపల్లి గ్రామంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే బిక్కన్‌సాహెబ్ గంధోత్సవ కార్యక్రమాని ఘనంగా నిర్వహించారు. అ సందర్భంగా బిక్కన్ సాహెబ్ దర్గను విద్యుత్ దీపాలంకరణతో శోభాయమానంగా అలంకరించారు. గ్రామా పంచాయితీలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం విద్యుత్ దీపాలతో ఒంటేపై ఊరేగింపుగా తీసుకవచ్చి దర్గాకు భక్తి శ్రద్దలతో సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల జంగయ్య, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతీరాజశేకర్‌రెడ్డి,సింగిల్‌విండో డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్,నాయకులు దండుశ్రీనివాస్‌గౌడ్,సిర్సవాడ శ్రీనివాస్,షేక్‌జమీల్,దండు శేకర్‌గౌడ్,గోరేమియా,ఇబ్రహీం, జానీ, గులామొద్దిన్, బషీర్, షకీల్, సబీర్, బుర్రిశ్రీను, పెద్ద జంగయ్య తదితరులు పాల్గోన్నారు.

## బోరుమోటర్ ప్రారంభించిన మాజీ ఎంపీపీ



బోరుమోటర్ ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్

**మాడ్గుల,జనవరి29,ప్రభాతవార్త:** మండలంలోని ఆర్కపల్లిలో బిక్కన్‌సాహబ్ దర్గ వద్ద నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాలకు నీటీ సమస్య లేకుండ ఉండేందుకు బోరుమోటర్ సర్పంచ్ ఏర్పుల జంగయ్యతో కలసి మాజీ ఎంపీపీ జర్పుల జైపాల్‌నాయక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్ సహకారంతో నూతనంగా బోరు వేయించి నూతన మోటర్ బింగిచి యాత్రిలకు నీటీ సమస్య రాకుండా చూశామన్నారు. షేక్ జమీల్,జానీ,షకీల్,శ్రీను,మొగులాన్, బిక్కన్, జాంగీర్, ఇబ్రహీం, చాందు, తోలు బిక్కయ్య,సీత సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థి దశలోనే సక్సెస్‌కు బాటలు వేసుకోవాలి

**ప్రముఖ సినీదర్శకుడు అనిల్ రావుపూడి**



దర్శకుడు అనిల్ రావుపూడిని సత్కరించి జ్ఞాపికను అందజేస్తున్న పాఠశాల సీఈవో శ్రవన్ తదితరులు

**మేడ్చల్, జనవరి 29. ప్రభాతవార్త :** ఒక వ్యక్తి జీవితంలో సక్సెస్ సాధించాలంటే అందుకు ముఖ్య భూమిక పోషించే సమయం కేవలం పాఠశాల స్థాయే నని ప్రముఖ సినీదర్శకుడు, విజ్ఞాన్ విద్యా సంస్థల పూర్వ విద్యార్థి అనిల్ రావుపూడి అన్నారు. మేడ్చల్‌లోని విజ్ఞాన్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఈ సందర్బంగా మాట్లాడుతూ జీవితంలో ప్రతి వ్యక్తికి సక్సెస్ అనేదే జీవిత మలుపు అని, అదే గౌరవప్రదమైన స్థాయిలో ఉంచుతుందని, ఆ స్థాయికి వెళ్లాలంటే విద్యార్థి దశలో తీసుకునే నిర్ణయాలే ముఖ్య భూ మిక పోషిస్థాయని అన్నారు. జీవితంలో కేవలం చదువు మాత్రమే కాకుండ ఇతర రంగాల్లో నైపుణ్యం సాధించినప్పుడే ఒక స్థాయికి వెళుతాడని, చిన్న పిల్లలో ప్రతి ఒక్కరికి ఎదో ఒక రంగంలో ఒక నైపుణ్యం ఉంటుందని, దానికి గుర్తు పట్టి వెలికి తీసేందుకు తల్లితండ్రులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్బంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టకు న్నాయి. జిల్లా రైతు సమితి అద్యక్షుడు నందారెడ్డి, మాజి జడ్పిటిసి శైలజా హరినాథ్, పాఠశాల ప్రిన్సిపల్ జయరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న అక్రమ రేషన్‌బియ్యం

**దౌల్తాబాద్,జనవరి 29,ప్రభాతవార్త:**

వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో అశోక్ లెలాండ్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దామరిగిద్ద మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి వెంకటేష్ అనే వ్యక్తి రేషన్ బియ్యాన్ని అక్రమంగా అశోక్ లెలాండ్ వాహనంలో తరలిస్తుండగా పోలీసులు అట్టి వాహనాన్ని పట్టుకొని అక్రమ వ్యాపారీ కమ్మరి వెంకటేష్,డ్రైవర్ చింత కుంట శివపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.అక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు తప్పవని పోలీసులు ఈ సంధర్బంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు పొందటం కాదు.. ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలి

**బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి**

**కీసర,జనవరి29,ప్రభాతవార్త**

ఉద్యోగాలు పొందటం ముఖ్యం కాదు.. ఉద్యోగాలు సృష్టించే స్దాయికి యువత ఎదగాలని బాలవికాస వ్యవస్దాపకురాలు బాలతెరిసా జింగ్రాస్ అన్నారు. ఆదివారం రాంపల్లిదాయరలోని బాలవికాస కేంద్రంలో 1000 మంది యువతతో సామాజిక వ్యాపారం అనే అంశంపై రాష్ట్ర స్దాయి యువజన మహాసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి గుణాలతో ఉండాలని తెలిపారు. డబ్బులు,ఆస్తులు,గొప్ప గొప్ప ఉద్యోగాల కంటే మంచి విలువలతో కూడిన గుణం గొప్పదని అన్నారు. ఆడం బరంగా జీవించటం కంటే పది మందికి సహయం చేస్తూ జీవించడం చాలా గొప్పదని అన్నారు.సేవ దృక్పదం అలవర్చుకుని సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని తెలిపారు. బాలవికాస అధ్యక్షులు ఇంద్రారెడ్డి, జనవికాస అధ్యక్షులు లూర్దుమర్రెడ్డి,సోపార్ (కెనెడా) డైరెక్టర్ శోభారెడ్డి,బాలవికాస బోర్డు మెంబర్లు ప్రకాష్‌రెడ్డి, నర్మదారెడ్డి, డైరెక్టర్లు రాహుల్, సునితారెడ్డి,బాలవికాస మేనేజర్లు లత,ప్రతాప్‌రెడ్డి,తిరుపతి, మంజుల, శివరాం, విజేందర్, శోభ పుష్ప,మోసెస్,బాలరెడ్డి, శశిరెడ్డి పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి

## అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దాం

**కీసర,జనవరి29,ప్రభాతవార్త:**

అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దామని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన కీసరలోని అంబేద్కర్ 52వ జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి సత్తిరెడ్డి,మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మొరుగు రవీందర్,ప్రధాన కార్యదర్శి దాయర శ్రీనివాస్,గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పూంద్రు మహేష్,అంబేద్కర్ సంఘం నాయకులు కర్రె గణేష్,తుడుం శ్రీనివాస్,చినింగణి బాలరాజు,ఎర్ర సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చంద్రారెడ్డి

**నాగారం జనవరి29,ప్రభాతవార్త :** కాలనీ ప్రజలంతా ఐక్యమత్యంతో ఉండాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 17వ.వార్డు సత్యనారాయణ కాలనీ అసోసియేషన్ (క్యాలెండర్) నూతన కాలమాల పట్టికను చైర్మన్ చంద్రారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ...వార్డు సమ్యలను నా దృష్టికి తీసుకువస్తే వాటిని దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రఘు ప్రసాద్,ప్రధాన కార్యదర్శి ,రంగారెడ్డి, కోశాధికారి నాగరాజు,సలహాదారుడు రెడ్యా నాయక్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరుని పట్ల ఆత్మ నివేదనను అలవర్చుకోవాలి



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దాత

**కొత్తూర్, జనవరి 29, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండల ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి తన ఆధ్యాత్మిక భావజాలాన్ని చాటుతూ బుగ్గోనిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన శివాలయ నిర్మాణానికి రూ.51,116 వేల రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయ నిర్మాణ, అభివృద్ధి కమిటీ సభ్యులకు తన నివాసంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మానవ సేవే మాధవ సేవ అని మన పురాణాలు బోధిస్తున్నాయని, కానీ మాధవ సేవలో కూడా మానవ సేవ అంతర్లీనంగా ఇమిడి ఉందని కాబట్టి ప్రతి ఒక్కరు విధిగా ఆధ్యాత్మిక చింతనను, పరమేశ్వరుని పట్ల ఆత్మ నివేధన భావాన్ని అలవర్చుకుని తమ శక్తి కొలది మనస్ఫూర్తిగా దైవకార్యాలలో పాలు పంచుకోవడంతో పాటు భవిష్యత్ తరాల ప్రతినిధులైన తమ తమ పిల్లలు, యువకులతో కూడా ఈశ్వరుని పట్ల భక్తి భావనను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బండిరాజు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, బుగ్గ రమేష్, బండి మల్లేష్, శేఖర్, బండి శంకర్, బుగ్గ నరసింహ, బుగ్గ సాలయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## నవగ్రహ విగ్రహాల స్థాపనకు విరాళం



విరాళం అందజేస్తున్న మాజీ ఎంపీపీ వేణుగోపాల్

**కొత్తూర్, జనవరి 29, ప్రభాతవార్త :**

కొత్తూర్ పురపాలిక కేంద్రంలో శివమారుతి ఆలయంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపనా మహోత్సవాలు నేటి నుండి ప్రారంభ మవనున్నాయి. ఈనవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి సంబంధించిన అన్ని రకాల పూజా కార్యక్రమాలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నాయి. ఈసందర్భంగా కొత్తూర్ మండల మాజీ ఎంపీపీ వేణుగోపాల్‌గౌడ్ రూ.1లక్ష విరాళంగా అంద జేశారు.మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, బీజేపీ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రవల్లి నాగరాజుచారి, మాజీ వార్డు సభ్యులు లక్ష్మయ్య, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజుశర్మ తదితరులు ఉన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**కొత్తూర్, జనవరి 29, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలంలోని కోడిచెర్ల గ్రామంలో నిర్వహించి కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచల్‌లో మొదటి, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్లకు కోడిచర్ల ఎంపీటీసీ, కొత్తూర్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాషా బాయ్, శరత్‌రెడ్డి, శేఖర్ యాదవ్, శివశంకర్‌రెడ్డి, జంగయ్యయాదవ్, నర్సింహ్మాగౌడ్, యాదయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సురేష్, రాఘవేందర్, క్రికెట్ క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



బహుమతులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



## జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సం

### మద్యం మత్తులో డ్రైవ్ చేసిన యువతులు

హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వద్ద కారు బీభత్సం సృష్టించింది. అతివేగంగా వెళ్లి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. మద్యం మత్తులో ఉన్న యువతి కారు నడిపినట్లు తెలుస్తోంది. తాగి రోడ్డు పై షికారు చేస్తూ నిర్లక్ష్యంగా డ్రైవ్ చేసినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వద్ద తన కారుతో డివైడర్‌ను ఢీకొంది. దీంతో ఆమెతో పాటు కారులో ఉన్న యువతులు కారును అక్కడే వదిలి పరారయ్యారు. కారు దూసుకొస్తుండటంతో జనం భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్రేన్ సహాయంతో కారును అక్కడినుంచి స్టేషన్‌కు తరలించారు. కారు ఫిల్మ్‌నగర్ వైపు నుంచి చెక్‌పోస్టు వైపు వస్తుండగా ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారు నడిపిన వారిని విచారిస్తున్నారు.

## ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్‌ను పరిశీలించిన ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



అలైన్‌మెంట్‌ను పరిశీలిస్తున్న హెచ్‌ఏఎంఎల్ ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి

ధర్నాచౌక్, జనవరి 29, ప్రభాతవార్త: ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్‌ను ఆదివారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్‌ఏఎంఎల్) ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి పరిశీలించారు. నార్సింగ్ అండర్ పాస్ నుండి రాజేంద్రనగర్ గుట్ట వరకు సీనియర్ ఇంజనీర్‌లతో కలసి దాదాపు పది కిలోమీటర్లు నడిచి, అలైన్‌మెంట్‌లోని ప్రతి అంశాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్‌ను ప్రవేట్ ఆస్థుల సేకరణను నివారించే విధంగా లేదా తగ్గించే విధంగా ఖరారు చేయ్యాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుండి ప్రయాణీకులు సులువుగా చేరుకోవటం కోసం ఓఆర్‌ఆర్ అండర్ పాస్‌లను ఉపయోగించేందుకు వీలుగా స్టేషన్‌ల స్థానాలు నిర్ణయించాలని, పర్యావరణ హితంగా స్టేషన్‌లకు చేరుకోవటానికి కొత్త సైకిల్ ట్రాక్ కూడా ఏర్పాటుచేయాలని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ మెట్రోని మొదటి రోజు నుండి విజయవంతం చేసేందుకు స్కైవాక్‌లు, ఇతర పాదచారుల సౌకర్యాలు స్టేషన్ ప్లానింగ్‌లో అంతర్భాగంగా ఉండాలని ఆదేశించారు. ఎయిర్‌పోర్ట్ మెట్రో ప్రయాణం మరింత వేగవంతం చేయటానికి కొన్ని ప్రదేశాలలో వంపులను సడలించటం యొక్క సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. స్టేషన్‌ల కోసం పార్కింగ్ సౌకర్యాల అభివృద్ధి మరియు ప్రాజెక్ట్ వేగవంతం చేయటానికి తాత్కాలిక కాస్టింగ్ యార్డుల ఏర్పాటు కోసం కారిడార్ సమీపంలో తగిన బహిరంగ ప్రభుత్వ భూములను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఏఎంఎల్ ఛీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.ఆనంద్ మోహన్, జీఎం లు ఎం.విష్ణు వర్ధన్‌రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ నాయక్, ఎస్.ఈ. వై.సాయపురెడ్డి, డీఎస్‌పీ కే.శ్రీనాథ్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఆలోచింపజేసే డిపిఎస్ హెరిటేజ్ వాక్

### పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి



డిప్యూటీ మేయర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న స్కూల్ యాజమాన్యం

తార్నాక, జనవరి 29 ప్రభాతవార్త: మన సంస్కృతి, వారసత్వం గురించి పిల్లలకు తెలియజేసేందుకు కృషి చేయాలని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. డిపిఎస్ విధ్యాసంస్థల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 5వ హెరిటేజ్ వాక్ కార్యక్రమానికి పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రంగాల గురించి తెలిసేందుకు వివిద కార్యక్రమాలను చేపడుతున్న డీపీఎస్ కార్యక్రమాలు ఎంతో గొప్పవన్నారు. విద్యార్థులు కేవలం చదువే కాకుండా వివిద కార్యక్రమాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ఎన్నో సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయంగా ఉందని వాటిని తెలియజేసేందుకు స్కూల్లో కార్యక్రమాలను చేపట్టడం మంచి పరిణామం అన్నారు. విద్యారంగానికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. అనంతరం డీపీఎస్ గ్రూప్ ఆఫ్ స్కూల్ యజమాని మల్క కొమురయ్య మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీపీఎస్ స్కూల్స్ కార్యనిర్వాహణాధికారి యసస్వి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి, జగ్నవి, నటులు కిరణ్ అబ్బవరం, పలువురు పాల్గొన్నారు.

## ప్రజలకు శాంతి సౌభ్రాతృత్వాలు అవసరం

### వరల్డ్‌పీస్ కౌన్సిల్ అంతర్జాతీయ అధ్యక్షుడు పల్లబ్‌సేన్ గుప్తా

నాంపల్లి, జనవరి 29 ప్రభాతవార్త : ప్రపంచంలో జీవిస్తున్న ప్రజలందరికీ ముఖ్యంగా శాంతి, సౌభాతృత్వాలు చాలా అవసరమని, ఇవిలేకుండా అభివృద్ధి, సామాజిక న్యాయం, మంచి భవిష్యత్తు సాధ్యంకాదని వరల్డ్‌పీస్ కౌన్సిల్ అంతర్జాతీయ అధ్యక్షుడు పల్లబ్‌సేన్ గుప్తా పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలపై సామ్రాజ్యవాద శక్తులు బెదిరింపులకు పాల్పడుతూ ఆంక్షలు విధించడంవల్ల క్యూబావంటి అనేక దేశాలు ప్రమాదకర దుస్థితిని ఎదుర్కొంటున్నాయని, యుద్ధాలు మానవ జీవన వ్యయ సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తున్నాయని ఆయన ఆవేద వ్యక్తపరిచారు. హిమాయత్‌నగర్‌లో జరిగిన అఖిల భారత శాంతి, సంఘీభావ సంఘం, తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సంఘ జాతీయ అధ్యక్షుడు కె.యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. దిడ్డి సుధాకర్, సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యిద్ అజీజ్‌పాషా, సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ ఏపి కార్యదర్శి కె.రామకృష్ణ, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్.వీరయ్య, వివిధ పార్టీల నాయకులు ఎంఆర్‌జి.వినోద్‌రెడ్డి, పి.ఎల్.శ్రీనివాస్, మెట్ల జగన్, బొమ్మగాని ప్రభాకర్, తిప్పర్తి యాదయ్య, కాచం సత్యనారాయణ గుప్తా, నాగేశ్వరరావు పాల్గొని ఇటీవలే నూతనంగా ఎన్నికైన పల్లబ్‌సేన్ గుప్తాను శాలువా, గజపూల మాలతో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పల్లబ్‌సేన్ గుప్తా మాట్లాడుతూ వరల్డ్ పీస్ కౌన్సిల్ శాంతికి అవును, యుద్ధానికి కాదు అన్న నినాదంతో అన్ని దేశాల్లో పనిచేస్తుందన్నారు.

## నేడు హోంమంత్రి చేతులు మీదుగా సెట్విన్ సర్టిఫికెట్లు పంపిణీ

చార్మినార్, జనవరి 29 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ సంస్థ మోతీగల్లీ శిక్షణ కేంద్రం ఆధ్వర యంలో పలు వృత్తి విద్య, కంప్యూటర్ కోర్సులలో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈ నెల 30వ తేదీన సర్టిఫికెట్లను పంపిణీ చేయనున్నారని సెట్విన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. చార్మినార్ సమీపంలోని కిల్వత్ ఉర్దూ మస్కాన్‌లో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జరగనున్న కార్యక్రమానికి రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ ముఖ్య అతిధిగా విచ్చేయనున్నారని ఆయన తెలియజే శారు. వివిధ కోర్సులలో శిక్షణ పొందిన అభ్యర్థులకు హోంశాఖ మంత్రి మహమూద్ అలీ సర్టిఫికెట్లను ప్రధానం చేయనున్నారని, చార్మినార్ ఎమ్మెల్యే మహ్మద్ ముంతాజ్ అహ్మద్ ఖాన్, ఘాన్సీబజార్ డివిజన్ కార్పొరేటర్ ఫర్వీన్ సుల్తానాతో పాటు పలువురు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

## థర్డ్‌పార్టీ రిజిస్ట్రేషన్‌కోసం సొసైటీ తరపున అన్ని విధాల కృషి

యూసుఫ్‌గూడ, జనవరి 29, ప్రభాతవార్త : బోరబండ ఎన్‌ఆర్‌ఆర్‌పురం కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాలనీలోని థర్డ్‌పార్టీ రిజిస్ట్రేషన్‌కోసం సొసైటీ తరపున అన్ని విధాల కృషిచేయడం జరుగుతుందని సొసైటీ అధ్యక్షులు ఎమ్‌ఏ సత్తార్ అన్నారు. ఆదివారం బోరబండ సైట్ 1లోని సురేబాజ్‌ఖాన్ కమ్యూనిటీ హాల్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సబ్‌రిజిస్ట్రర్ బీమ్‌రాజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ లోని సభ్యులందరు ఐక్యతతో ముందుకు రావాలని సమస్యల పరిష్కారానికి తగిన విధంగా సహకరించుకోవాలని అన్నారు. గత 46సంవత్సరాలుగా ఈసహకార సంఘం ఎంతో ఉన్నతంగా ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు ఎమ్‌ఏ సత్తార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా కాలనీలలోని నివాసితులు థర్డ్‌పారీ రిజిస్ట్రేషన్‌ల విషయమై కృషిచేయడం జరుగుతుందని అదేవిధంగా కొంత



బోరబండ ఎన్‌ఆర్‌ఆర్‌పురం కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సొసైటీ అధ్యక్షులు ఎమ్‌ఏ సత్తార్

మంది సభ్యులకు స్థలాలు కేటాయించాల్సి ఉందని కాలీ స్థలాలను సర్వే నిర్వహించి అందరికి న్యాయం జరిగేలా ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి మంత్రి కేటీఆర్ జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మేల్యే మాగంటిగోపినాథ్ దృష్టికి కూడా తీసకువెళ్ళడం జరిగిందన్నారు. థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్ విషయంల స్థానిక ఎమ్మేల్యే మాగంటిగోపినాథ్ తమ కెంతో సహాయ సహకారాలు

# పిల్లల్లో శ్వాసకోశ సమస్యలు అధికం

### దగ్గు, జ్వరం, వారినికోసారి అనారోగ్యం

### ఆసుపత్రులకు క్యూకడుతున్న పిల్లలు

హైదరాబాద్ జనవరి 29 ప్రభాతవార్త: దగ్గు, జ్వరం, వారానికోసారి అనారోగ్యంతో పిల్లల్లో శ్వాసకోశ సమస్యలు అధికమవుతున్నాయి. ఫలితంగా కొందరికి నిమోనియా రావడం వల్ల గత మూడు నెలలుగా పిల్లల్లో పదేపదే అనారోగ్యానికి గురవుతున్నారు. వైద్యం చేయించినా మళ్లీ వారానికో జబ్బు పడుతుండడం పిల్లల తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా బడికి వెడుతున్న పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్న తల్లిదండ్రుల సంఖ్యల బాగానే పెరిగింది. అసలు వైద్యులు సరిగా చికిత్స అందిస్తున్నారా లేదంటే పోషణపరంగా తామేమైనా నిర్లక్ష్యం చేస్తున్నామనా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిమోనియా వచ్చిన సందర్భంలో చికిత్స చేయించినా కూడా సమస్య అదే విధంగా ఉంటోంది. మెటాన్యూమోవైరస్, పారాఇన్‌ఫ్లూయెంజా, ఇన్‌ఫ్లుయెంటా, స్వైన్‌ఫ్లూల వైరస్‌లే కారణం అని వైద్యులు చెబుతున్నారు. కరోనా కారణంగా దాదాపు మూడేళ్ళ పాటు అంతా ఇంటికే పరిమితమవడంతో 12ఏళ్ళలోపు పిల్లలంతా బయటకురాని పరిస్థితి ఏర్పడడం, దీంతో పిల్లలంతా భౌతికంగా తరగతులకు హాజరైనారు. ఈ పరిస్థితుల వల్ల ఒక్కసారిగా శ్వాసకోశ సమస్యలు బాగా పెరిగాయని వైద్యులు చెబుతున్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేని పిల్లలు కూడా ఇప్పుడు బజ్జుల బారినపడుతున్నారు. శ్వాసకోస సమస్యలు వచ్చిన మూడు రోజుల్లోనే కొందరు పిల్లలు నిమోనియా బారినపడుతున్నారని, మరికొందరు పిల్లలు నిమోనియా బారినపడుతున్నారని, మరికొందరిలో ఆక్సిజన్ ఇవ్వాల్సిన అవసరం ఏర్పడుతోందని చెబుతున్నారు.

మరి పిల్లల్లో ఈ సమస్య ఎందుకు అంటే మెటాన్యూమోవైరస్, పారాఇన్‌ఫ్లూయెంజా, ఇన్‌ఫ్లుయెంటా, స్వైన్‌ఫ్లూల వైరస్‌లే కారణం అని వైద్యులు చెబుతున్నారు. ఈ వైరస్‌లు ఒకటి తగ్గిన తర్వాత మరొకటి పిల్లలపై దాడిచేస్తున్నాయని, ఫలితంగా మళ్ళీమళ్లీ దగ్గు, జ్వరం బారినపడుతున్నారని అంటున్నారు. అయితే మరో మూడు నెలలపాటు ఇదేతరహా పరిస్థితులుంటాయని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా మంది పిల్లలు, పెద్దలు కూడా గతంలో జలుబు, జ్వరం, దగ్గు వస్తే వైద్యులు ఏం మెడిసిన్ ఇచ్చారో ఆ తర్వాత వచ్చినప్పుడు వైద్యుడిని సంప్రదించకుండా మళ్లీ ఆవే మందులు వాడుతున్నారు. ఇలా స్వీయ ఔషద వినియోగం వల్ల కూడా కొంత నష్టం జరిగిందని వైద్యులు చెబుతున్నారు. కొన్నిసార్లు ఒకే తరహా మందులు వాడటం మంచిదికాదని, యాంటిబయోటికన్స విపరీతంగా వాడటం వల్ల కూడా పిల్లల్లో సమస్యలు వస్తాయనివైద్యులు చెబుతున్నారు. మరో అధ్యయనం ప్రకారం కోవిడ్ తర్వాత పిల్లలు పదేపదే అనారోగ్యానికి గురవుతున్నారని, ప్రతి వారానికో, పది రోజులకో ఆసుపత్రికి వస్తున్నారు. ఒక్కసారి బజ్జు పడని పిల్లలంటూ దాదాపఉ ఎవరూ లేరని చెప్పవచ్చు. అనారోగ్యంతో ఆసుపత్రులకు వస్తున్న వారిలో కొందరికి ఐసీయు అడ్మిషన్స్ అవసరమవుతున్నాయి. వారిలో ఇమ్యునిటీ రావడానికి కొంత సమయం పడుతోందని, తల్లిదండ్రులు ఆందోళనకు గురికావద్దని వైద్యులు చెబుతున్నారు. పిల్లలు, అనారోగ్యం బారినపడితే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని, ప్రస్తుతం చలి వాతావరణంలో వైరస్ చాలా యాక్టివ్‌గా ఉంటాయని, పదేపదే రూపం మార్చుకుంటూ దాడి చేస్తాయని, సాయంత్రంపూట పిల్లలను బయటకు తీసుకు వెళ్లవద్దని, ఒకవేళ వారిని బయటకు తీసుకెళ్ళాల్సివస్తే మధ్యాహ్నం తీసుకెళ్లవచ్చని సలహా ఇస్తున్నారు.

## అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు : మంత్రి తలసాని

కంటోన్మెంట్, జనవరి 29 ప్రభాతవార్త: అగ్నిప్రమాదాల నివారణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం సనత్ నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట్ డివిజన్ మినిస్టర్ రోడ్డులో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగిన డెక్కన్ మాల్ భవనం కూల్చివేత పనులను మంత్రి తలసాని పర్యవేక్షించి పరిసర ప్రాంతాల ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ అగ్నిప్రమాదానికి గురైన డెక్కన్ మాల్ భవన పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని కూల్చివేత పనులు చేపట్టామన్నారు. కూల్చి వేత పనులు పూర్తైయ్యే వరకు చుట్టుప్రక్కల వారిని కంటికి రెప్పలా చూసుకుంటామన్నారు. ప్రమాదం జరిగిన రోజు నుండి ఈ ప్రాంత ప్రజలను మరో చోటికి సిఫ్ట్ చేసి వసతి కల్పించి ఆహారం కూడా అందిస్తున్నామన్నారు. అగ్నిప్రమాదంలో ముగ్గురు మరణించగా కుటుంబానికి 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేసియా ఇస్తున్నామని ప్రకటించారు. ఇలాంటి ఘటనలు దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన చర్యలపై మంత్రి కేటీఆర్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం కూడా నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. అనుమతి లేని భవనాలు, జనవాసాల మధ్య ఉన్న గోదాముల విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశంపై చర్చించినట్లు ఆయన తెలిపారు. ఇక ముందు అగ్నిప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భవన



మినిస్టర్ రోడ్డులో అగ్నిప్రమాదం జరిగిన డెక్కన్‌మాల్ కూల్చివేత పనులను పరిశీలిస్తున్న మంత్రి తలసాని తదితరులు

యజమానులకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బేవరేజెస్ కార్పోరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేశ్, రాంగోపాల్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రం ఏర్పడిన తరువాత కుల వృత్తులకు పూర్వ వైభవం : మంత్రి శ్రీనివాస్ గౌడ్



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. గౌడ జన హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను రాష్ట్ర అధ్యక్షులు యెలిశెట్టి విజయ్‌కుమార్ గౌడ్‌తో కలిసి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అన్ని కులాలను, మతాలను సమానంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఆదరిస్తుందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా నీరా భవనాన్ని త్వరలో ప్రారంబోత్సవ చేయనున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ సహకారంతో తాటి, ఈత చెట్లకు రెంటల్ రద్దు, గీత వృత్తిదారులకు రూ.2 వేల పించన్, ప్రమాదశాత్తు మరణించిన గీత కార్మికులకు రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియ వంటి కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. సర్ధార్ పాపన్న గౌడ్ జయంతి, వర్థంతిని ప్రభుత్వం అధికారికంగా చేపడుతుందన్నారు. ట్యాంక్ బండ్ మీద పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటుతో పాటు కోకాపేటలో 5 ఎకరాలల్లో వంద కోట్ల విలువైన భూమి గౌడ ఆత్మ గౌరవ భవనం కోసం రూ. 5 కోట్లను అందిస్తుందన్నారు. అన్నికులాలకు అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోగౌడ కులస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

మలక్‌పేట్, జనవరి 29 ప్రభాతవార్త: ముసురాంబాగ్ ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామి వారి 24వ చతుర్వంశతి, బ్రహోత్సవాలు, శ్రీ శివ పార్వతి అమ్మవార్ల 15వ పంచ దశ బ్రహోత్సవాలు, ద్వితీయ మహాకుంబాభిషేకం తధితర పూజా కార్యక్రమాలు ఆదివారం సాయంత్రం నుంచి ప్రారంభయ్యాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు పూర్ణచందర్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకురార్పరణతో పూజా కార్యక్రమాలు ప్రారంభమం అయ్యాయని చెప్పారు.

## తెలంగాణలో టీడీపికి గత వైభవం తీసుకువస్తాం

**టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ● బాచుపల్లిలో తెలుగు తమ్ముళ్ళ ఆత్మీయ సమ్మేళనం**

నిజాంపేట్, జనవరి 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో టీడీపిని బలోపేతం చేసి అధికారం సాధించేందుకు నిరంతరం కృషి చేస్తామని టీటీడీపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో టీడీపీ సినియర్ నాయకుడు లీడర్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ళ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ టీడీపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముఖ్య అతిధిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి ప్రజలలో, కార్యకర్తల్లో మంచి ఆదరణ ఉందని, రాబోయే ఎన్నికల్లో కూడా పార్టీకి విశేషమైన ఆదరణ లభిస్తుంద న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రతీ కార్యకర్త డివిజన్, వార్డు, బూత్ స్థాయిలలో ఇంటింటికి, గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపి గెలుపుకు ప్రతి ఒక్కరు నిరంతరం శ్రమించి గత వైభవాన్ని తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**బీఆర్‌ఎస్ పార్టీ నుంచి టీడీపిలోకి భారీగా చేరికలు**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని నిర్వహించిన తెలుగు తమ్ముళ్ళ ఆత్మీయ సమ్మేళనంలో కాసాని జ్ఞానేశ్వర్ సమక్షం లో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి అధిక సంఖ్యలో టీడీపి జెండా పుచ్చు కున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూసకంటి వెంకటేష్ త న అనుచరులతో టీడీపి జెండా పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు జ్ఞానేశ్వర్ పార్టీ కండువా కప్పి సాదరంగా



తెలుగు తమ్ముళ్ల ఆత్మీయ సమ్మేళనంలో టీడీపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

ఆహ్వానించారు.

**లీడర్ నర్సింహారెడ్డిని తెలుగు తమ్ముళ్ళు ఆదర్శంగా తీసుకోవాలి: కాసాని**

నిజాంపేట్ కార్పొరేషన్ టీడీపి సీనియర్ నాయకుడు లీడర్ నర్సింహారెడ్డి తెలుగు తమ్ముళ్ళకు ఆదర్శంగా నిలిచాడని, ఎంతో మంది అనేకమార్లు ప్రలోభ పెట్టిన, అధికార కాంక్ష చూపించినా టీడీపి పట్ల తన విధేయతను చాటుకున్నాడన్నారు. నిజాంపేట్ పరిధిలో టీడీపి కార్యకర్తలకు అండగా ఉంటూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి రాష్ట్ర నాయకుడు కాసాని వీరేష్, టీడీపి మల్కాజిగిరి ఉపాధ్యక్షుడు లీడర్ నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసి సత్తన్న, దూళ్ళపల్లి రాజేష్, చంద్రహాస్, రాము పాల్గొన్నారు.

## బ్రాహ్మణులు ఐక్యమత్యంతో పథకాలను అందిపుచ్చుకోవాలి : డా. కె.వి.రమణాచారి

నాంపల్లి, జనవరి 29 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని బ్రాహ్మణులంతా సమైక్యం, కలసికట్టుగా ఐక్యమత్యంతో ఉంటూ ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి కోరారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య, హైదరాబాద్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమింపబడిన మాజీ కేంద్రమంత్రి డా. సముద్రా వేణుగోపాలాచారికి ఆత్మీయ సత్కారం, బ్రాహ్మణ సమాఖ్యల సమ్మేళనం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో బ్రాహ్మణుల సర్వతోముఖాభివృద్ధి ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తును ఏర్పాటుచేసి దేశంలో ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా వివిధ పథకాలు ప్రవేశపెట్టడంతో ప్రత్యేక భవనానికి ప్రభుత్వ భూమి, నిధులను కేటాయించారని, గోపన్నపల్లి వద్దనున్న అన్నిహంగులున్న ఈ భవనం త్వరలో ప్రారంభోత్సవం జరుపుకోనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ నుండి కేంద్రమంత్రుల పదవుల్లో పి.వి.నరసింహారావు తర్వాత సముద్రాల వేణుగోపాలాచారి పనిచేయడం యావత్ బ్రాహ్మణులకు గర్వకారణమన్నారు. ఇటీవలే వేణుగోపాలాచారికి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్‌కు అధ్యక్షుడుగా నియమించడాన్ని బ్రాహ్మణ సమాజం హర్షించాలన్నారు. చివరిగా ఉన్నత పదవుల్లో ఉన్నవారు మంచిపనులకు తోడ్పాటునిస్తూ చెడును సమూలంగా



ఎస్.వేణుగోపాలాచారి దంపతులకు ఘనంగా ఆత్మీయ సత్కారం గావిస్తున్న రమణాచారి, జగన్‌మోహన్‌శర్మ, నాగేశ్వర్

పారద్రోలాలని రమణాచారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న సమాఖ్య అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్‌మోహన్‌శర్మ, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర సిద్ధాంతి, మా ఇఎన్‌టి హాస్పిటల్స్ ఛైర్మన్, ఎండి బి.సునీతాకుమార్, కె.రామాచారి, జొన్నలగడ్డ సూర్యకాంతం, తులసి శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, నరేంద్రచారి, బి.రాంప్రసా ద్, పి ఎంకె.గాంధీ తదితరులు పాల్గొని ముందుగా డా. ఎస్.వేణుగోపాలాచారి దంపతులను గజమాల, జ్ఞాపికలతో వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా ఆత్మీయ సత్కారం గావించి వేణుగోపాలాచారి సమాజానికి చేస్తున్న విశేషసేవలను కొనియాడారు. చివరిగా ఆత్మీయ సత్కార స్వీకర్త డా. సముద్రాల వేణుగోపాలాచారి తన స్పందనలో బ్రాహ్మణులు ఎన్ని సంఘాలుగావున్నాఐక్యమత్యంతో ఉండాలన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు



ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు నిర్వహిస్తున్న కళాకారులు

ఉప్పల్, జనవరి 29 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం శ్రీ నటేశ్వరి పౌండేషన్ ఆఫ్ ఆర్ట్స్ కలర్స్ నిర్వహకులు నివేదిత వంగల గురు శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పుష్పాంజలి, వినాయక కౌతం, కృష్ణజనన శబ్దం, వినరో భాగ్యము, నవశ్రి వాయతేయ్, అన్నమాచార్య కీర్తనలు, తదితర అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కళాకారులు సాహిత, విష్ణుప్రియ, శ్రీలేఖ, ప్రణతి, సాత్విక తదితరలు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. యక్షగాన కంఠీరవ డాక్టర్ పసుమర్తి శేషుబాబు, పి.శ్రీనివాసా బంగారయ్యశర్మ పాల్గొని కళాకారులను అభినందించారు.

## హాఫీజ్‌పేట్ వైకుంఠధామ అభివృద్ధికై వినతి



వైకుంఠధామాన్ని అభివృద్ధి చేయాలని కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ధాత్రినాథ్‌గౌడ్ తదితరులు

సైబరాబాద్ ప్రతినిధి, జనవరి 29 ప్రభాతవార్త : హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని పాతహాఫీజ్‌పేట్ గ్రామానికి ఉన్న వైకుంటధామంలో నెలకొనివున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం స్థానిక నాయకుడు నిమ్మల ధాత్రినాథ్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. హాఫీజ్‌పేట్‌లోని వైకుంతధామంలో దాదాపు 11 కులాలకు చెందినవారు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారని, ఇక్కడ కొన్ని సమస్యలు ఉండడంతో గతకొంతకాలంగా తాము తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని తెలిపారు. దీంతో తామే గత రెండు నెలలుగా నీటి అవసరాలకోసం బోరు వేసుకోవడంతోపాటు చిన్న గదిని సైతం నిర్మించామని తెలిపారు. అయినా వైకుంఠధామంలో చేపట్టాల్సిన పనులు మరెన్నో ఉన్నాయని, ముఖ్యంగా సుందరీకరణ పనులు చేపట్టాలని తామంతా కోరుకుంటున్నామని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వ నిధులు విడుదల చేయించి తమ స్మశానవాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు సుందరీకరణ పనులు చేపట్టాలని కోరారు. వినతిపత్రం సమర్పించినవారిలో స్థానిక నాయకులు శంకర్‌గౌడ్, ఎన్.భాస్కర్, మల్లేశ్, రవి, అశోక్, వెంకటేశ్, సత్తిరెడ్డి, సాయిప్రసాద్, టి.భాస్కర్ లున్నారు.